క్లుప్తంగా

విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర కీలకం



వనటౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర కీలకమని భారతీయ యువశక్తి ట్రస్ట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఏఎల్ఎస్ ప్రసాద్ అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో భారతీయ యువశక్తి ట్రస్ట్ సహకారంతో శనివారం అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎల్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారి సమస్యలను అర్థం చేసుకోవాలన్నారు. ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కెరీర్ లక్ష్యాలను అభివృద్ధి చేసేలా అధ్యాపకులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. యువతలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మెంటరింగ్, మార్గదర్శకత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తున్న విధానాలను వివరించారు. అనంతరం అధ్యాపకులతో ముఖాముఖి చర్చ నిర్వహించి వారి సందేహాలకు సమాధానాలు అందించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చిట్టా అమర్ సుధీర్, కోశాధికారి రాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ వి.చంద్రశేఖరరావు, ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ ఎస్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బూత్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిరామ్



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సుప్రీం కోర్టు తీర్పు ఉత్తర్వుల మేరకు ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిరామ్, తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లారెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం వారు కలెక్టర్‌ను కలిసి సుప్రీంకోర్టు తీర్పు కాపీని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు సుప్రీం కోర్టు ఉత్తర్వులు దోహదం చేస్తాయన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

అక్రమాలకు కూటమి స్కెచ్!

- పెద్ద ఎత్తున దొంగ ఓట్లు వేయించుకునేందుకు యత్నాలు
- బయట ప్రాంతాల నుంచి వచ్చిన యువత కోసం వేట
- ఒక్కొక్కరికీ రూ.1000 నుంచి రూ.1500 ఇస్తామంటూ మధ్యవర్తులను సంప్రదింపు



సాక్షి టాస్క్‌ఫోర్స్, విజయవాడ: అధికారాన్ని అడ్డుపెట్టుకుని నగర పాలక సంస్థ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు కూటమి నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా పెద్ద ఎత్తున దొంగ ఓట్లు వేయించేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అందుకోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నగరంలోని హాస్టళ్లు, బ్యాచిలర్ రూమ్స్‌లో ఉండే యువత కోసం వేట ప్రారంభించినట్లు తెలిసింది. వైఎస్సార్ సీపీ ప్రాబల్యం ఎక్కువగా ఉండి, తమకు అనుకూలంగా లేని డివిజన్‌లలో దొంగ ఓట్లు వేయించుకునేందుకు పథకం వేస్తున్నట్లు తెలిసింది. అందుకోసం ఒక్కో యువకుడికి రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకూ ఇస్తామంటూ మధ్యవర్తులను సంప్రదిస్తున్నట్లు తెలిసింది.

పాత ఓటరు లిస్టు కావడంతో...

ప్రస్తుతం 2024 ఓటరు లిస్టు ఆధారంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దీంతో ఓటరు లిస్టులు 15 నుంచి 20 శాతం మంది స్థానికంగా ఉండక పోవడం, కొందరు మృతి చెందడం జరిగింది. అంతేకాక గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూటమి పార్టీలకు చెందిన నేతలు కుప్పలు తెప్పలుగా దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు వాటన్నింటినీ పోల్ చేయించుకునేందుకు యత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది.

ముందుగానే జాబితా ఎంపిక...

ప్రస్తుతం టీడీపీ చేతిలో ఎస్ఐఆర్ యాప్ ఉంది. దీంతో ఓటరు లిస్టులో ఉన్న వారిలో స్థానికంగా ఉండని వారి జాబితా కూడా వారు ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిసింది. నగరంలో ఓటు కలిగి, విదేశాల్లో; ఇతర నగరాల్లో ఉన్న వారు ఓటు వేసేందుకు వచ్చే అవకాశం లేదు. దీంతో అలాంటి వారి ఓట్లు ఇతర యువతతో వేయించుకునేందుకు స్కెచ్ వేస్తున్నారు. అందుకోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నగరంలో ఉంటున్న యువతీ, యువకుల కోసం టీడీపీ నేతలు వేట ప్రారంభించినట్లు తెలిసింది. ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున నగరానికి దొంగ ఓట్ల కోసం తరలింపు కార్యక్రమం చేపట్టినట్లు సమాచారం. మున్సిపోల్స్‌లో గెలుపు కోసం ఎన్ని అడ్డదారులు, అక్రమాలకు పాల్పడేందుకైనా కూటమి నాయకులు సిద్ధమైనట్లు తెలిసింది.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ కలెక్టరేట్‌లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ లక్ష్మీశ, ఎన్నికల వ్యయ పరిశీలకుడు బి.విజయకుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన నిబంధనలు, అభ్యర్థుల ఎన్నికల వ్యయ పర్యవేక్షణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిధిలో నిబంధనలు పాటించాలి

పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి టెంట్లు ఏర్పాటు చేయరాదని, 100 మీటర్ల పరిధిలో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లకు పంపిణీ చేసే ఓటరు స్లిప్పులపై ఎలాంటి గుర్తులు, పార్టీ చిహ్నాలు ఉండరాదని తెలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, వ్యయపరిశీలకుడు విజయ్‌కుమార్

పారు. అభ్యర్థులు పోలింగ్ బూత్‌లోకి వెళ్లే సమయంలో ప్రిసైడింగ్ అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా ధరించాలని, పార్టీ కండువాలు ధరించి పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లరాదని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోలింగ్ ఏజెంట్లపై ప్రిసైడింగ్ అధికారులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంటారని వివరించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు.

ఎన్నికల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): నగర పాలక సంస్థ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలు అందించనున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, పారదర్శకమైన రీతిలో నిర్వహించడానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఎన్నికల విధి నిర్వహణలో క్యూ లైన్స్ మేనేజ్‌మెంట్‌లో స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా భాగస్వాములను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ గ్రౌండ్‌లో ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు విధులు ఏవిధంగా నిర్వహించాలనే విషయంపై దిశానిర్దేశం చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 1100 మంది సేవలు అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెన్నెల శ్రీను, డీసీపీలు సరిత, సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, సీఏ ఎండీ దుర్గారావు, ఆర్ఐ రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో నిరంతర విద్యుత్ సరఫరా

ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి



మాట్లాడుతున్న పి.పుల్లారెడ్డి

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఏ విధమైన అంతరాయాలు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) సీఎండీ పి.పుల్లారెడ్డి చెప్పారు. నగరంలోని ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన విద్యుత్ సరఫరా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా జిల్లాల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సంబంధిత అధికారులు ముందస్తుగా క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సంబంధిత ఎన్నికల అధికారులతో విద్యుత్ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పుల్లారెడ్డి ఆదేశించారు. సమావేశంలో సంస్థ పరిధిలోని అన్ని జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్ట్



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్

3.1 కిలోల గంజాయి, కారు స్వాధీనం

మంగళగిరి రూరల్/నగరంపాలెం: పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వ్యక్తి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారంలోకి దిగి చివరకు పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన మంగళగిరి మండలం పరిధిలోని కాజ గ్రామంలో జరిగింది. గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎస్పీ వకుల్ జిందాల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మంగళగిరి మండలం కాజ గ్రామానికి చెందిన చదల నందమయ్య విజయవాడకు చెందిన వెనిగళ్ల పద్మ వద్ద నాలుగు కిలోల గంజాయిని రూ.68 వేలకు కొనుగోలు చేశాడు. మంగళగిరి, విజయవాడ, కాజ ప్రాంతాల్లోని యువకులను లక్ష్యంగా చేసుకుని విక్రయాలు సాగిస్తున్నాడు. ఈ క్రమంలో విజయవాడకు చెందిన పప్పు ఉమానాగు, కావర్తి షణ్ముఖ్, కట్టా మహేష్, మొగిలిశెట్టి లక్ష్మణ్ కళ్యాణ్, వల్లెపు వెంకటేష్ అలియాస్ వెంకటేశ్వరరావు, కుప్పాల శ్రీనివాస్, కృష్ణాజిల్లా మంటాడకు చెందిన కోడెబోయిన రంజిత్, గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన తాడిబోయిన కోటేశ్వరరావుతో కలిసి ముఠాగా ఏర్పడి అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాత్రి కాజ సమీపంలోని వెంకటరెడ్డిపాలెం జాతీయ రహదారి అండర్‌పాస్ వద్ద గంజాయి విక్రయాలు జరుగుతు



స్వాధీనం చేసుకున్న గంజాయి

న్నట్లు అందిన సమాచారంతో మంగళగిరి రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 3.1 కిలోల గంజాయి, కారు, తూకం వేసే కాటా మెషిన్, ప్యాకింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.62 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ముఠాలో ఆరుగురికి గతంలో నేర చరిత్ర ఉండగా, ముగ్గురు రౌడీషీటర్లుగా ఉన్నట్లు వెల్లడించారు. గంజాయి సరఫరాకు సంబంధించి కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయవాడకు చెందిన వెనిగళ్ల పద్మ, పిడుగురాళ్లకు చెందిన ఆకాష్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన నార్త్ డీఎస్పీ కె.వెంకటేశ్వర్లు, మంగళగిరి రూరల్ సీఐ చిరుమామిళ్ల వెంకట్, పోలీసు సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

65 శాతం సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక బూత్‌లు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి నగరంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు 65 శాతం ఉన్నాయని అధికారులు నివేదికలు చెబుతున్నాయి.

నగరంలోని మొత్తం 846 పోలింగ్ కేంద్రాల్లో కేవలం 290 కేంద్రాలు (34.3శాతం) మాత్రమే సాధారణ కేంద్రాలుగా ఉండగా, మిగిలిన 556 కేంద్రాలు (65.7 శాతం) సున్నిత, అత్యంత సున్నిత కేంద్రాలుగా గుర్తించారు. సున్నితం (సెన్సిటివ్ 390 కేంద్రాలు (46.1శాతం) ఉన్నాయి. అత్యంత సున్నితం (హైపర్ సెన్సిటివ్ 166 కేంద్రాలు (19.6%) ఉన్నాయి.

సర్కిల్ వారీగా

- సర్కిల్-1 (31 నుంచి 58 వార్డులు): 270 బూత్‌లలో - 86 బూత్‌లు సాధారణంగా ఉండగా సెన్సిటివ్‌గా 151 బూత్‌లు ఉన్నాయి. 33 బూత్‌లు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయి.
- సర్కిల్-2 (1, 59 నుంచి 86 వార్డులు): 292 బూత్‌లు ఉండగా అందులో 104 సాధారణంగా, 128 సమస్యాత్మకంగా, 60 అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయి.
- సర్కిల్-3 (2 నుంచి 30 వార్డులు): 284 బూత్‌లు ఉండగా వాటిలో 100 సాధారణ బూత్‌లు కాగా 111 సమస్యాత్మకంగా, 73 అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయి.

సర్కిల్-1: వార్డు 54 (10), వార్డు 55 (9), వార్డు 46 (9)

సర్కిల్-2: వార్డు 80 (11), వార్డు 61 (10), వార్డు 77 (10), వార్డు 64 (7)

సర్కిల్-3: వార్డు 11 (10), వార్డు 3 (9), వార్డు 9 (9), వార్డు 15 (9), వార్డు 2 (8), వార్డు 26 (8) – అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయి.

బందోబస్తుకు సవాల్

నగరంలో 556 కేంద్రాలకు వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, అదనపు పోలీసులు, కేంద్ర బలగాలు, మైక్రో అబ్జర్వర్లు అవసరమని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా 166 హైపర్ కేంద్రాలకు 100 శాతం వెబ్ కాస్టింగ్‌తో పాటు సెక్టార్ ఆఫీసర్ల తనిఖీలు తప్పనిసరి చేయాలని అధికారులు ఎన్నికల కమిషన్‌కు నివేదించారు.

మణిపాల్ హాస్పిటల్‌లో ఆస్ట్రేలియా వీసా వైద్య పరీక్షలు

తాడేపల్లి రూరల్: ఆస్ట్రేలియా వెళ్లేందుకు వీసా కోసం అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్‌కు అధికారిక గుర్తింపు లభించినట్లు హాస్పిటల్ డైరెక్టర్ జె. రామాంజనేయరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర తెలుగు ప్రాంతాల నుంచి ఆస్ట్రేలియా వీసాకు దరఖాస్తు చేసుకునే వారు ఇకపై తమ వైద్య పరీక్షల కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఇమ్మిగ్రేషన్ నిబంధనల ప్రకారం నిర్వహించే ఆరోగ్య పరీక్షల్లో 501, 502, 704, 707 కేటగిరీలకు సంబంధించిన పరీక్షలతోపాటు, వీసా మెడికల్ అసెస్మెంట్‌లో భాగంగా అవసరమైన ఇతర డయాగ్నస్టిక్ పరీక్షలను కూడా ఆసుపత్రిలో నిర్వహిస్తారని వివరించారు. ఆస్ట్రేలియాలో స్థిరపడిన దాదాపు లక్ష మంది దాకా గల తెలుగు ఎన్ఆర్ఐలకు, వారి కుటుంబాలకు ఈ సదుపాయం ఉపయోగపడుతుందని తెలిపారు. వైద్య పరీక్షలు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటు లో ఉంటాయని, ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో ఈ సేవలు ఉండవని తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిన్ మేడపైన, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. ప్రవీణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోదగిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన:

1. సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీతలు: శ్రీ జన్ను అనిల్ రాజ్‌కుమార్, తండ్రి : జన్ను పాల్ రాజ్‌కుమార్, యూనిట్ -2, 40 ఫాంట్లీ Pl, డిక్రవిల్ న్యూ సౌత్ వేల్స్ - 2061, ఆస్ట్రేలియా, నివాసం : డోర్ నెం.14-5-21, మండి బజారు, పోస్ట్ ఆఫీస్ దగ్గర, వరంగల్ - 506002, తెలంగాణ రాష్ట్రం. వారు డిమాండ్ నోటీసు తేది. 15-03-2025 ప్రకారం తేది.15-03-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.1,23,48,782/- + తేది.16.03.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై తేది.19-11-2026న విక్రయించబడునని దీనిమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూల్ ఆస్తి వివరములు: [illegible]
రిజర్వు ధర : రూ.31,34,000/- ధరావత్తు : రూ.3,13,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2. సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ కుర్మా సోలోమెన్ రాజ్, తండ్రి : కుర్మా మోసెస్, డోర్ నెం.21-11-61/2, జి-3, ఎమ్ఎస్ టవర్స్, 3వ లైన్, ఎస్‌బిఐ ఏటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520008, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. హామీదారు: శ్రీమతి శిరీష కుర్మా, ... వారు డిమాండ్ నోటీసు తేది. 16-06-2025 ప్రకారం తేది.11-06-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.1,41,44,269/- + తేది.12.06.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు ... తేది.19-11-2026న విక్రయించబడునని ... [illegible]
షెడ్యూల్ ఆస్తి వివరములు: [illegible] Google Coordinates: 16.533611; 80.594917
రిజర్వు ధర : రూ.1,49,50,000/- ధరావత్తు : రూ.14,95,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 19-11-2026, సమయం : ఉ. 11.00 గంటల నుండి సా. 04.00 గంటల వరకు
[illegible]
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు: [illegible] www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... M/s. PSB Alliance & M/s. Baanknet ... https://baanknet.com ... support.baanknet@psballiance.com ... [illegible]
తేది: 30-10-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

B.Sc., Nursing
Govt. / Convenor Quota Seat కు Inter Bi.PC Group తో AP EAPCET పాసైన వారు అర్హులు. స్కాలర్ షిప్ వచ్చును.
సంప్ర: 9848129500

■ శ్రీవాణి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

■ 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! అక్టోబర్‌లో ఎగ్జామ్‌లో పాస్ అవ్వండి ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, PG, MBA, MCA, దూర విద్య (Since: 2001). ✆ 98486 65678

■ Open 10th & Open Inter (MEC, CEC, HEC గ్రూపులకు) APO SS ద్వారా 2026-27 సం॥రం అడ్మిషన్లు జరుగుచున్నవి. బెజవాడ రాజారావు హైస్కూలు, అరవింద వీధి, విద్యాధరపురం, విజయవాడ-12. ✆ 0866 - 2411914, 94402 80263

PARAMEDICAL COURSE
■ 2026-2027 విద్యా సంవత్సరమునకు DMLT Course, DMRT, DOA, D.Anaes, D.Dialysis, Inter MLT, MPHW (F) కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇన్స్టిట్యూట్, విజయవాడ ✆ 98482 42880

Real Estate

■ గొల్లపూడి, రాయనపాడు, కండిపర్రు, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో మీ ఫ్లాట్లు, స్థలాలు, పొలాలు అమ్మదలచిన / కొనదలచిన సంప్ర: ✆ 91776 22242

FLAT FOR SALE
■ 2 & 3 BHK డీలక్స్ ఫ్లాట్స్, Patamata S.Ft. @ 5000 & Currency Nagar @ 3,500 గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్డ్ టౌన్ ప్లాన్స్, M.P డెవలపర్స్ ✆ 88856 50007

HOUSE FOR SALE
■ ప్రేమియం లగ్జరీ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ సాయి మారుతీ రెసిడెన్సీ నందు అద్భుతమైన డిజైన్, ప్రశాంత వాతావరణంలో పెనమలూరు కాలనీ, రోడ్ నెంబర్ 3 నందు అమ్మకం ✆ 76740 73636

■ 2. తాడేపల్లిలో ఈ ఇల్లు అమ్మబడును. 117 చ.గ॥లు (2017లో కట్టినది) గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు. కేవలం 30 లక్షలు మాత్రమే. సంప్ర ✆ 83099 43899

■ విజయవాడ కండిపాడు-పునాదిపాడు క్రేసెంట్ లెజెండ్ ప్రక్కన తూర్పు ఫేస్, 168 చ.గ. లలో ఇండిపెండెంట్ బిల్డింగ్ గృహప్రవేశము నకు సిద్ధంగా కలదు. ✆ 96188 96669, 94417 15911

PLOT FOR SALE
■ బంపర్ ఆఫర్.. బంపర్ ఆఫర్ కేవలం సెంటు 2 లక్షలకే అవకాశం ఫామ్‌ల్యాండ్ పామర్రు ఏరియా కురుమద్దాలి ప్రాంతంలో లభించును. ✆ 94922 32834

TO-LET COMMERCIAL
■ గాంధీనగర్, స్విమ్మింగ్ పూల్ ఎదురు, డోరు నెం. 26-19/1-5 లో గ్రౌండ్ ఫ్లోర్ 2000 చ.అ. ఆఫీస్ / గోడౌన్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 965 222 3528.

Services

PEST CONTROL
■ Dr. Pest Management Solutions. చెదల నివారణలో 30 సం.ల అనుభవం గల సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్త వంతెన సెంటర్ విజయవాడ ✆ 99480 93509, 82917 01348

Wanted

■ కంకిపాడు పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్వైజర్స్ జీతం: 18600/- & సెక్యూరిటీ గార్డ్స్ జీతం: 15600/- కావలెను మూడు పూటలా భోజనం ఫ్రీ ✆ 98853 41366

■ ఆటోమొబైల్ సాఫ్ట్‌వేర్ మార్కెటింగ్ చేయుటకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కమ్యూటర్ అనుభవం & 2 వీలర్ తప్పనిసరి. ప్రెషర్స్ కూడా సంప్రదించవచ్చు. VJA ✆ 98497 11844

■ VJA, బెత్లెహేమ్ నగర్, రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు 2 వీలర్ (స్కూటీ) వచ్చిన లేడీ స్టాఫ్ & బాధ్యతలు (ఫ్యామిలీ) కావలెను. ✆ 9292802024

■ Wanted Faculty for Physics and Computers for 6th to 10th Classes. Pragna School, kankipadu. Ph. 9966699623.

■ విజయవాడ మరియు పరిసర ప్రాంతాలలో ఐబ్‌వర్క్ పేషెంట్లను / పిల్లలని చూసుకొనుటకు ట్రైన్డ్ నర్సులు (25 వేలు) కేర్ టేకర్స్ (20 వేలు) + భోజనం + వసతి రూమ్ ✆ వాట్సప్ / కాల్ 91608 35559 / 97018 57559

■ WANTED Any Graduate to work as a Back End Operations in Vijayawada location. Interested persons (male only) contact no ✆ 7013511502 or mail to kowthahr@gmail.com

■ WANTED B.Com to work as a Accountant in Vijayawada location. Preferably Brahmins. Contact no ✆ 7013511502 or mail to kowthahr@gmail.com

■ విజయవాడలో గవర్నర్‌పేటలో PRESS ఫాస్ట్‌ఫుడ్ స్టాఫింగ్ & బాయ్‌స్ కావలెను 20-35 సం॥ [illegible] ✆ 98682 68791, 72072 42672

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
రూ.600/- రూ.125/-
ఫోన్ : 99122 20347